RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 370 | శనివారం 02 మే 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ, | పేజీలు :6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

# ప్రజలతోనే నా నిబద్ధత

2

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సీఎం చంద్రబాబు కార్మికులకు అండగా నిలుస్తూ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 ముఖ్య ప్రాంతాల్లో కార్మికుల కోసం ప్రత్యేకంగా 'లేబర్ అడ్డాలు' ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. నేడు కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు 'శ్రమ శక్తి' పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు.



ఎమ్మెల్యేల కంటే ప్రజలే ముఖ్యం.. 22 నెలల్లో రూ.63 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశాం: సీఎం చంద్రబాబు

మేడే సందర్భంగా పమిడిముక్కలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

కార్మికుల కోసం రాష్ట్రంలో 15 చోట్ల వసతులతో కూడిన లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన

గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడి

పునరుద్ధరించిన కార్మిక సంక్షేమ పథకాలు, కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణంపై హామీ

ప్రజలతోనే తన నిబద్ధత అని, ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని స్పష్టీకరణ

# కూటమి ప్రభుత్వం పేదల సేవకే అంకితం

## మంత్రి కొలుసు పార్థసారథి



మేడే సందర్భంగా కృష్ణా జిల్లాలో పర్యటించిన మంత్రి కొలుసు పార్థసారథి వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు గుప్పించారు. జగన్, వైసీపీ నేతలు అబద్ధాలను నిజం చేసేలా 'గోబెల్స్' ప్రచారం చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం కంటే వైసీపీ హయాంలోనే ఎక్కువ సంక్షేమం జరిగిందని నిరూపించే దమ్ము జగన్ అండ్ కోకు ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. ఏ గ్రామానికైనా వచ్చి చర్చించడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు.

మేడే సందర్భంగా మొవ్వ మండలం కారకంపాడులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలిసి మంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల 1వ తేదీని ఒక కార్యక్రమంగా భావించి పేదలకు పింఛన్లు అందజేస్తున్నారని, కూటమి ప్రభుత్వం పేదల సేవకే అంకితమైందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పిల్లల భవిష్యత్తే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. అందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక జగన్ మడమ తిప్పారని పార్థసారథి ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు కూటమి పాలనలో మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్లు వేస్తూ రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని తెలిపారు




2

# విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట..

రూ. 8,097 కోట్ల అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!



# పవన్ ఖేరాకు సుప్రీంకోర్టులో ఊరట

2

అసోం సీఎం భార్యపై ఆరోపణల కేసు...

ముందస్తు బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు

విదేశీ పాస్‌పోర్టులు, విదేశీ ఆస్తుల ఆరోపణలపై ఫిర్యాదు చేసిన అసోం సీఎం భార్య


పోలీసులు కేసు నమోదు చేయడంతో ముందస్తు బెయిల్ కోరిన పవన్ ఖేరా

# అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం

అమరావతి పనుల కోసం రూ. 2,400 కోట్ల నిధుల మంజూరు

భవనాల అలంకరణకు ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని మండిపాటు

సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబు నిధులు మళ్లిస్తున్నారని ఆరోపణ



2

## విద్యాశాఖలో

# లోకేశ్ మార్క్..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం

సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు

రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్

ప్రభుత్వ పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి వంటి మహనీయుల పేర్లు

స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి




# డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్

సాదరంగా స్వాగతం పలికిన ఉన్నతాధికారులు

క్షేత్ర స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు విశేష అనుభవం ఉన్న అధికారి ఆనంద్

2



# నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

-పదో తరగతి ఉత్తీర్ణులకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్-కూటమి ప్రభుత్వ సంస్కరణల వల్లే మెరుగైన ఫలితాలు వచ్చాయని వ్యాఖ్య

-విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ప్రణాళికలను ప్రశంసించిన పవన్ -ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంపై హర్షం

-విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులకు, అధికారులకు అభినందనలు

ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.

2



RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
శనివారం 02 మే 2026

# ప్రజలతోనే నా నిబద్ధత

ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ... ఎండ, వానల నుంచి రక్షణ కల్పించేలా అన్ని వసతులతో ఈ లేబర్ అడ్డాలను నిర్మిస్తామని తెలిపారు. ఇవి కేవలం కార్మికులు సేద తీరే షెల్టర్లుగానే కాకుండా, వారి నైపుణ్యాన్ని పెంచే 'స్కిల్ డెవలప్‌మెంట్' కేంద్రాలుగా కూడా పనిచేస్తాయని వివరించారు. ఆధునిక పనిముట్లు అందించి, శిక్షణ ఇవ్వడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

సంక్షేమానికి పెద్దపీట: చంద్రబాబు

సంక్షేమ పథకాల అమలులో ఎన్డీఏ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 62.47 లక్షల మందికి ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నామని, గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వివరించారు. ఏడాదికి రూ.33 వేల కోట్లు కేవలం పింఛన్లకే కేటాయిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని, దీనిని భారంగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 263 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని గుర్తుచేశారు.

గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని తెలిపారు. నిర్మాణ రంగ కార్మికుడి వివాహానికి రూ.25 వేలు, ప్రసూతి సాయంగా రూ.20 వేలు, సాధారణ మరణానికి రూ.60 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్మికుల సౌకర్యార్థం అచ్యుతాపురం, గుంటూరు, శ్రీసిటీ, కర్నూలుతో పాటు రాజధాని అమరావతిలోనూ కొత్త ఈఎస్ఐ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలతోనే నా నిబద్ధత

గత ప్రభుత్వ హయాంలో ప్రజలు స్వేచ్ఛగా తిరిగే, నవ్వే పరిస్థితి లేదని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రానికి మరో స్వాతంత్ర్యం వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాను, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన మాట కోసం గత 22 నెలలుగా నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. "నా నిబద్ధత ప్రజలతోనే. ఎమ్మెల్యేల తరఫున నేను ఉండను, ప్రజల పక్షానే ఉంటాను. వారి పనితీరును ప్రజల సమక్షంలోనే సమీక్షిస్తాను" అని తేల్చిచెప్పారు. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులతో కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ, తెలుగు జాతిని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తన ధ్యేయమని చంద్రబాబు పేర్కొన్నారు

# విద్యాశాఖలో లోకేశ్ మార్క్

ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫొటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫొటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు. "ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది.

రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర

విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

## డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్

డీజీపీ కార్యాలయానికి చేరుకున్న సీవీ ఆనంద్ కు ఉన్నతాధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, ఆయన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.

1991 బ్యాచ్‌కు చెందిన ఆయనకు క్షేత్రస్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు విశేషమైన అనుభవం ఉంది. వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో పనిచేసిన సమయంలో మావోయిస్టు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని శాంతిభద్రతలను కాపాడారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేస్తూ నగర భద్రతలో తనదైన ప్రత్యేక శైలిని ప్రదర్శించారు.

సీవీ ఆనంద్ అంటేనే టెక్నాలజీకి మారుపేరు. ఈ-చలాన్, స్పీడ్ గన్స్ వంటి వ్యవస్థలను ప్రవేశపెట్టి ట్రాఫిక్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. రివర్సిబుల్ లేన్లు, ఫ్రీ లెఫ్ట్ వంటి విధానాల ద్వారా వాహనదారుల ఇబ్బందులను తగ్గించడంలో ఆయన విజయం సాధించారు. ఇప్పుడు పూర్తిస్థాయి డీజీపీగా రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ నియంత్రణ మరియు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆయన ఎలాంటి వినూత్న వ్యూహాలను రూపొందిస్తారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## పవన్ ఖేరాకు సుప్రీంకోర్టులో ఊరట

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పవన్ ఖేరాకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ భార్య రిణికి భూయాన్ శర్మపై అనుచిత వ్యాఖ్యల కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ముందస్తు బెయిల్ ఇవ్వడానికి గౌహతి హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చందుర్కర్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది.తనకు పలు పాస్‌పోర్టులు ఉన్నాయని, విదేశీ ఆస్తులు ఉన్నాయంటూ కాంగ్రెస్ నేత చేసిన ఆరోపణలపై రిణికి భూయాన్ శర్మ గౌహతిలో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పవన్ ఖేరా అభ్యర్థించగా, గౌహతి హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పవన్ ఖేరా తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు వినిపించారు.

## విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట.

ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది.

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు పలుచోట్ల జెండాల ఆవిష్కరణ

రేపల్లె

స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు భారీగా పాల్గొని మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మిక హక్కుల సాధన కోసం నినాదాలు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తమ డిమాండ్లను గట్టిగా వినిపించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కే. సాంబశివరావు ఎర్రజెండాను ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వారికి అవసరమైన సకల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం మేడే పురస్కరించుకొని కార్మికులు పరస్పరం స్వీట్లు పంచుకొని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కన్నెగంటి రమేష్ బాబు, ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సింగం వాణిశ్రీ, ఏఐటియుసి రేపల్లె ఏరియా నాయకులు కోన శ్రీనివాసరావు, ఏ టి యు సి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పి. నాగాంజనేయులు, మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు పడమటి బిక్షాలు, శ్రీరామ్ శెట్టి శ్రీనివాసరావు , ఇసుకపల్లి హమాలి కార్మికులు, ఆటో యూనియన్ కార్మికులు, రేపల్లె ఆర్టీసీ కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణంలో డప్పు వాయిద్యాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి సీనియర్ నాయకులు కన్నెగంటి రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు వెంటనే యాక్సిడెంట్ బెనిఫిట్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఉప్పాడి రోడ్డులో తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సీనియర్ తాపీ మేస్త్రి ధర్మారావు ఎర్రజెండాను ఎగురవేసి కార్మికులతో కలిసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇసుకపల్లి వేర్‌హౌస్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు గేటు ముందు ఎర్రజెండా ఎగురవేసి స్వీట్లు పంచిపెట్టారు. అలాగే రింగ్ రోడ్ సెంటర్‌లో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద ఆటో కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేసి మేడే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. మొత్తం మీద రేపల్లె పట్టణం నలుమూలలా కార్మికులు ఐక్యంగా మేడే వేడుకలను నిర్వహిస్తూ తమ హక్కుల సాధనకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.

## అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం

అమరావతి అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర కేబినెట్ దాదాపు రూ. 2,400 కోట్ల నిధులు మంజూరు చేయడంపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. కేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయని, ఇవి కేవలం చంద్రబాబు గారి 'సంపద సృష్టి' కోసమే తప్ప ప్రజల కోసం కాదని ఆయన ఆరోపించారు. సచివాలయ భవనాల గ్లాస్ క్లాడింగ్ వంటి పనుల కోసం రూ. 2,400 కోట్లకు పైగా కేటాయించడమేంటని సజ్జల విస్మయం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని కేవలం భవనాల అలంకరణకే ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు.ఒకవైపు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్వహణకు నిధులు లేవని చెబుతూ వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న ప్రభుత్వం, మరోవైపు రాజధాని భవనాల కోసం వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. అమరావతిని 'భ్రమరావతి'గా అభివర్ణిస్తూ, చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం కృష్ణా నదిలా నిధులను అక్కడికి మళ్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. భూములు దోచుకునే బరితెగింపు పెరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నారా లోకేష్ పై పవన్ కల్యాణ్ ప్రశంసలు

ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్-టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సి యం కు పంచాంగాన్ని అందిస్తున్న వాస్తు పండిట్

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వాస్తు సామ్రాట్,జ్యోతిష వాస్తు సేవ రత్న, యునెస్కో వాస్తు పండిట్,ఓంకార విశ్వశక్తి పుణ్యక్షేత్ర ఆస్థాన పండిట్,దైవజ్ఞ సార్వభౌమ,వేద వ్యాస గీతామాశ్రమ పండిట్ గా విరాజుల్లుతున్న బ్రహ్మశ్రీ వంగర చలమయ్య సిద్ధాంతి పంచాంగాన్ని అందించారు.ఈ సందర్భంగా చలమయ్య మాట్లాడుతూ తాను స్వయంగా రచించి, తయారుచేసిన శ్రీ పరాభవ నామ సంవత్సర,ఉగాది పంచాంగమును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందించడం జరిగిందన్నారు.2047 విజన్ తో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి కి ఆయురారోగ్యాలు సమకూరాలని, రాష్ట్రాన్ని సర్వతోముఖ భివృద్ధిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని,ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నట్లు సిద్ధాంతి చలమయ్య కోరారు.




## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

అట్లూరు మే 1

అట్లూరు మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు స్వయంగా ఇంటింటికి వెళ్లి ఆయన చేతుల మీదుగా అందజేశారు అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్కడి స్థితిగతులు తెలుసుకొని పేదలకు సొంత డబ్బులు ఇచ్చినాడు



అట్లూరు మండలంలోని కుంభగిరి గ్రామపంచాయతీ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి తిరుణాల మహోత్సవము అత్యంత వైభవంగా జరిగినది ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైనారు అట్లూరు మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని మనసార ప్రార్థించినాడు

## జమ్మలమడుగులో హరూన్ బజాజ్ షోరూం ప్రారంభోత్సవం..

కస్టమర్లకు అందుబాటులో స్కూటర్ల విక్రయం

జమ్మలమడుగు ఏప్రిల్ 01: జమ్మలమడుగు పట్టణంలోని తాడిపత్రి రహదారిలో జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ సాదిక్ భాషా ఖాద్రి మరియు పెనుగొండ దర్గా పీఠాధిపతి ముక్తియార్ అహ్మద్ హుస్సేన్ లు ఈరోజు హరూన్ బజాజ్ షోరూం నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, పీఠాధిపతులు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లో సుపరిచితులైన దఫెధార్ గయాజ్ భాష మరియు కోయిలకుంట్ల ఆషిఫ్ హరుణ్ బజాజ్ షోరూంను సక్రమంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే వాహన కొనుగోలు దారులతో సంబంధాలు కలిగి ఉండి దీనదినాభివృద్ధి చెందుతూ తమ వ్యాపారాన్ని విస్తరించుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన షోరూమ్ లో ప్రత్యేక ఫాతిహా నిర్వహించి యజమానులనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో హరుణ్ బజాజ్ కడప జిల్లా మేనేజర్ పరమేష్, ఫైనాన్స్ మేనేజర్ గిరి, కె.ఆర్.ఆర్. తహసీల్దార్ మహబూబ్ బాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు దఫేదార్ ఫయాజ్ భాషా, ముస్లిం మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



RNI No Tel / 2012 /4241

హైదరాబాద్ ఎస్టేట్

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

తెలుగు దిన పత్రిక

hyderabadestate.co.in

శనివారం 02 మే 2026

# పాత్రికేయుడు ఓంప్రకాష్ తండ్రి స్మారకార్థం దివ్యాంగుల శిక్షణా కేంద్రానికి ఆర్థిక సాయం..

**- ఉత్తమ ఉద్యోగిగా విశేష సేవలు అందించిన ముువ్వా చిన్న సుబ్బరాయుడు చిరస్మరణీయుడు.**

**- వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి.**

పులివెందుల మే 01
సహృదయుడు, స్నేహశీలి, కార్యదక్షుడిగా, ఉత్తమ ఉద్యోగిగా,కడప జిల్లాపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా తన ఉద్యోగ జీవితంలో ప్రజలకు విశేషసేవలశీదించి, అటుకుటుంబానికి, ఇటు ఉద్యోగజీవితానికి వందశాతం న్యాయం చేకూర్చి, అందరి ఆదరాభిమానాలు చూరగొన్న ముువ్వా చిన్న సుబ్బరాయుడు చిరస్మరణీయుడని, ఆయన సేవాతత్పరతను పుణికిపుచ్చుకున్న వారి కుమారుడు ముువ్వా ఓంప్రకాష్ తన తండ్రి వర్ధంతి సందర్భంగా దివ్యాంగుల శిక్షణాకేంద్రానికి చిరుసాయమందించి చేయూతనివ్వడం అభినందనీయమని,ముువ్వా కుటుంబసభ్యుల సేవాస్ఫూర్తి అందరికీ ఆదర్శమని వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డా.ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రముఖ పాత్రికేయుడు ఓంప్రకాష్ తండ్రి ముువ్వా చిన్నసుబ్బరాయుడు 20వ వర్ధంతిని పురస్కరించుకొని, స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో దివ్యాంగులు, ముువ్వా కుటుంబ సభ్యులు ఆయన పవిత్ర ఆత్మకు శాంతిచేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈసందర్భంగా దివ్యాంగుల శిక్షణా కేంద్రానికి ఓంప్రకాష్ ఆర్థిక సాయం అందించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, జర్నలిస్ట్ ముువ్వా ఓంప్రకాష్, టైలరింగ్ సెంటర్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి, శిక్షణార్థులు శివాజీ రాజారెడ్డి, ప్రభాస్,




రమణమ్మ, సోనీ, ప్రమీల, నాగలక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకై ఐక్యంగా ఉద్యమిద్దాం..

**- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి. చంద్రశేఖర్ .**

బద్వేల్ మే 01 అంజి.. :-
కడపజిల్లా బద్వేల్ పట్టణంలో ప్రపంచ కార్మిక 140 దినోత్సవం మే డే సిఐటియు ఆధ్వర్యంలో పెన్షనర్ కార్యాలయంలో సదస్సు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సదస్సు కు ప్రజాసంఘాల ఐక్య కన్వీనర్ కే. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కడప జిల్లా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి, చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సమాజంలో కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున కాలరాస్తోందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని వారు అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శ్రమజీవుల హక్కులను నిర్వీర్యం చేస్తూ బహుళజాతి సంస్థలకు, కార్పొరేట్ శక్తులకు పెద్ద ఎత్తున సంపదను దోచిపెట్టి మరింత ధనవంతులను చేసే విధంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో కార్మికుల కోసం 44 కార్మిక చట్టాలు ఉండగా మోడీ ప్రభుత్వం అన్నింటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లగా విభజించి కార్మికుల హక్కులను కాల రాశారు. కార్మికుల 8 గంటల పనిదినం కోసం వందలాదిమంది ప్రాణ త్యాగాలు చేసి సాధించిందన్నారు. కానీ పాలకులు నేడు ప్రాథమిక పని గంటల హక్కును ధ్వంసం చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. 8 గంటల పని దినంను యాజమాన్యాలకు అనుకూలంగా 12 గంటలకు పెంచడం పోరాటం ద్వారా సాధించుకున్న



హక్కులు నిర్వీర్యం చేయడమేనన్నారు. ఒక వైపు అధిక ధరలతో కార్మిక వర్గం ఆదాయాలు రోజురోజుకు పడిపోతుంటే మరోవైపు దేశంలో శతకోటీశ్వరుల సంఖ్య 207 మందికి చేరిందన్నారు. దీని కారణంగా పేదలు, ధనికుల మధ్య తీవ్ర అంతరం పెరిగి పోతుందన్నారు. ఇలాంటి నేపథ్యంలో మే డే స్ఫూర్తితో పని గంటల అమలు కోసం పోరాడుతూనే విశాల ప్రాతిపదికన ప్రజానీకాన్ని ఏకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంపద కార్మికుల శ్రమ ద్వారా మాత్రమే సృష్టించబడుతుందని, ఆ శ్రమను కొద్దిమంది వ్యక్తులు విచ్చలవిడిగా దోచుకుని కోటీశ్వరులుగా మారుతున్నారని ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలన్నీ యజమానులకు అనుకూలంగా మార్చి కార్మికులను జీవం లేని శవాలుగా మారుస్తోందన్నారు. రానున్న కాలంలో కార్మిక వర్గం, ప్రజానీకం కలిసి ఐక్య పోరాటం ద్వారా హక్కులను పరిరక్షించుకునేందుకు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేంద్రబాబు, హరి,ఆవాజ్ జిల్లా




అధ్యక్షులు చాంద్ భాషా ,హమాలి వర్కర్ యూనియన్ నాయకులు పెద్ద బాబయ్య ,చిన్న , ఓబయ్య , బిల్డింగ్ వర్కర్ నాయకులు నాయబ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ ,విద్యుత్ కాంటాక్ట్ డివిజన్ కార్యదర్శి పీసి. కొండయ్య ,నరసింహులు , మున్సిపల్ యూనియన్ కార్యదర్శి నాగేంద్రబాబు ప్రెసిడెంట్ హరి ఆటో యూనియన్ నాయకులు ఓబులేష్ ,షఫీ,చేతి వృత్తిదారుల సంఘం బద్వేల్ పట్టణ కార్యదర్శి నాగార్జున ,ఎన్ పి ఆర్ డి సంఘం నాయకులు ముర ప్రసాద్, వెంకటపతి , శ్రీను కౌరవృత్తిదాల సంఘం నాయకులు సుబ్బరాయుడు మహిళా ఐద్వా సంఘం నాయకురాలు కైరున్ బి, బాలమ్మ ,దుర్గమ్మ , మస్తాన్ బి స్వప్న,లక్ష్మీకాంతమ్మ నాగలక్ష్మి మార్తమ్మ ఆవాజ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ సత్తార్ ,అన్వర్ భాష, బాబయ్య ,ప్రభాస్,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొన్న కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి.

బద్వేల్ మే 01
కడపజిల్లా బద్వేలు నియోజకవర్గం,అట్లూరు మండలం, కుంభగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న డిసిసి బ్యాంక్ చైర్మన్ కు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు మేళా తాళాలతో ఘనస్వాగతం పలికారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న సూర్య నారాయణ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. పూజ అనంతరం అర్చకులు డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి వేదాశీర్వచనం అందించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బద్వేలు నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, స్వామి వారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ తో పాటు స్థానిక నాయకులు,భారీ సంఖ్యలో భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన రితేష్ రెడ్డి.

పోరుమామిళ్ల మే 01 :- కడపజిల్లా పోరుమామిళ్ల మండలంలోని నాగలకుంట గ్రామానికి చెందిన పోతుగంటి పీరయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 35,000/- మరియు ముసల్‌రెడ్డి పల్లె గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాసులు కు రూ. 30,000/- విలువైన చెక్కులను బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి స్వయంగా వారి నివాసాలకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు, వినతులను రితేష్ కుమార్ రెడ్డికి తెలియజేయగా, వాటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా రితేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రితేష్ కుమార్ రెడ్డిని దుశ్శాలువా, పుష్పగుచ్ఛాలు తో ఘనంగా సత్కరించారు.

# స్వర్ణరథంపై సిరుల తల్లి శ్రీ పద్మావతి అమ్మవారి దివ్య కటాక్షం..

**- గోవింద నామస్మరణల మధ్య దివ్య దర్శనానందం.**





తిరుపతి మే 01
తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న వసంతోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం స్వర్ణరథోత్సవం భక్తి వైభవంతో అద్భుతంగా జరిగింది. సిరుల తల్లి శ్రీ పద్మావతి అమ్మవారు స్వర్ణరథంపై ఆశీనురాలై భక్తులకు దివ్య కటాక్షం ప్రసాదించారు. ఆలయంలో వైదిక కార్యక్రమాల అనంతరం అర్చకులు అమ్మవారి ఉత్సవమూర్తిని శాస్త్రోక్తంగా స్వర్ణరథంపై ప్రతిష్ఠించారు. అనంతరం నాలుగు మాడ వీధుల్లో స్వర్ణరథం సంచరించగా, భక్తుల గోవింద నామస్మరణలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ప్రత్యేకంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అపార భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగడం విశేష ఆకర్షణగా నిలిచింది. కర్పూర హారతులు సమర్పిస్తూ అమ్మవారి దివ్య దర్శనంతో భక్తులు ఆధ్యాత్మికానందంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఎస్ ఈ నరసింహ మూర్తి, ఏఈఓ దేవరాజులు, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ చెంగల్ రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి తదితర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దేవుని పుణ్యమా అని మా ప్రాణాలు పోలేదు...!

**- బాధితులు వీరపు చంద్రశేఖర్, రవణమ్మ.**






వేముల మే 01
కడప జిల్లా వేముల మండలం చాగలేరు గ్రామంలో చంద్రశేఖర్ భార్య రవణమ్మ అను దంపతులు వెల్దుర్తి రామ్మోహన్ సంబంధించిన చౌడు మిద్దెలో మూడు సంవత్సరాల నుండి కాపురం చేస్తున్నారు ఆ ఇంటిలో గానుగ పెట్టుకొని చమరునూనె అమ్ముకొని జీవనం సాగించేవారు ఎన్నడు లేని విధంగా హఠాత్తుగా 30-04-2026.. గురువారం రాత్రి 10 గంటల సమయంలో వర్షం పడింది. అదే సమయంలో ఇంటి పై కప్పుకు ఉన్న దూలము ఊడిపోవడం వలన ఇల్లు పైకప్పు కూలిపోయింది. ఈ సందర్భంగా వీరపు చంద్రశేఖర్ మాట్లాడుతూ.... గురువారం వర్షం కురిసిన సమయంలోనే ఇంటి పైకప్పు దూలం ఊడిపోయి పైకప్పు కూలిపోయింది అన్నారు దేవుని పుణ్యమా అని ఆ రాత్రి వరండాలో నేను నాభార్య పడుకున్నాము. వరండాలో గాక పైకప్పు కూలిపోయిన ఆ ఇంటిలో పడుకొని ఉన్నట్లయితే ఏం జరిగి ఉండేదో ఊహకందదని అన్నారు. ఇంటి పైకప్పు కూలిపోవడం వలన 2 డ్రమ్ములు చమురు నష్టపోయాము వాటి విలువ 40 వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే వీఆర్వో మా ఇంటి వద్దకు వచ్చి ఇంటిని పరిశీలించారు. మమ్మల్ని వివరాలు అడిగి తెలుసుకుని సోమవారం ఎమ్మార్వో కార్యాలయం కు ఆధార్ కార్డులు ఫోటోలు తీసుకొని రండి అని చెప్పారన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ అనిమెల బోగాదెమ్మ తిరుణాల....

వీరపునాయునిపల్లి మే 01 కడప జిల్లా వీరాపునాయునిపల్లి మండలం అనిమెల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ అనిమెల బోగాదెమ్మ తిరుణాల మూడు సంవత్సరాలకు ఒక్కసారి జరుగుతుందని. మూడు రోజులు తిరుణాల అని,ఈ మూడు రోజులు అమ్మవారి ముడుపులు చెల్లించడానికి బోనాలతో వచ్చి వారి యెక్క ముడుపులు చెల్లిస్తారని, ఇక్కడకి వచ్చిన భక్తుల కోరికలు తీర్చే చల్లని తల్లి అంటున్నారు. పిల్లలు లేని వాళ్ళకి పిల్లలను అనారోగ్యము తో బాధపడుతున్న వారికి ఆరోగ్యం ప్రసాదించే తల్లి అని ఇక్కడికి వచ్చిన భక్తులు అంటున్నారు. సిరిబండి



ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఉత్సవం స్థానిక కళలు, సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. గ్రామం లోని ప్రజలందరినీ ఏకం చేస్తుంది. ఆంగ రంగా వైభముగా ఈ తిరుణాల జరుగుతుంది. ప్రతి రోజు అన్నదానం కార్యక్రమం జరుగుతుంది. శ్రీ శ్రీ శ్రీ అనిమెల బోగాదెమ్మ తిరుణాల వేడుకలు....కరుణాకర్ రెడ్డి, రామాంజనేయులు యాదవ్, రామకృష్ణ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శ్రీను వడ్డే, రమణారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి తిరుణాల జరుగుతుంది. ఈ తిరుణాల వేడుకలను తిలకించడానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలి రావడం విశేషం.



# దక్షిణాది రాష్ట్రాలలో ఎస్సీ రిజర్వేషన్లు 15 శాతం నుంచి 30 శాతానికి పెంచాలి

## దండు వీరయ్య మాదిగ ఉద్యమానికి శ్రీకారం..





దువ్వూరు మే 01
భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న 1950లో భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాటి జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికీ మా జనాభా 10 అంతలు పెరిగిన ఎస్సీల రిజర్వేషన్లు ఒక్క శాతం కూడా పెరగలేదు. విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలు జనాభా ప్రాతిపాదికన దక్కడం లేదు. అందువల్ల చాలా రాష్ట్రాలలో వెనుకబడి ఉన్నాము. నూతన కులగణంకాల సేకరణ ద్వారా 2029 ఎన్నికలకు ముందు జనాభా సేకరణ చేసి మేమెంతనో మాకు అంత రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ నేడు దువ్వూరులో దేవాన్ని కళ్యాణమండపంలో జరిగిన ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యకర్త దుబ్బోల్ల వెంకటరమణ కుమారుని వివాహానికి హాజరైన ఏపీఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత మాన్యశ్రీ దండు వీరయ్య మాదిగ విలేకరుల తో మాట్లాడుతూ.... దేశంలో రెండవ రాజధానిని దక్షిణాది రాష్ట్రాలలో ఏర్పాటు చేయాలని ఇందుకోసం అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజా సంఘాలు ఈ డిమాండ్ ను సాధించుకోవాలి, 76 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వ పరిపాలన వ్యవస్థ ఢిల్లీలోనే కేంద్రీకృతమై ఉంది. ప్రజా సమస్యలు కేంద్రప్రభుత్వం దగ్గరకు తీసుకెళ్లేందుకు దాదాపు 2500 కిలోమీటర్ల ప్రయాణం చేయవలసి వస్తుంది. అంతేకాకుండా కాలుష్య వాతావరణం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న తప్పని పరిస్థితులలో పోక తప్పడం లేదు. అదేవిధంగా ప్రధానమంత్రి విడిది భవనాన్ని దక్షిణాది రాష్ట్రలలో ఏర్పాటు చేయాలి. 2029 ఎన్నికలకు డిలిమిటేషన్ రాజకీయ పునర్విభజన ద్వారా కొత్త పార్లమెంటు స్థానాలు పెంచాలని కేంద్రం యోచిస్తున్నది. ఇందులో భాగంగా దక్షిణాది రాష్ట్రాలకు ఎస్సీ ఎస్టీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి దండు వీరయ్య మాదిగ డిమాండ్. ఈసారి శీతాకాల పార్లమెంటు సమావేశాలు దక్షిణాది రాష్ట్రాలలో నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని పై డిమాండ్ల సాధన కోసం జూన్ 15న మద్రాసులో దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జరగనున్నది ఈ సమావేశం అనంతరం ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తాం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ప్రతిపక్ష నేతలను మద్దతు ఇవ్వాలని కోరుకున్నట్లు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ దండు వీరయ్య మాదిగ దువ్వూరు విలేకరుల సమక్షంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డప్పు చర్మకారుల రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం మాదిగ, ఏపీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శులు సి. వెంకట నారాయణ మాదిగ, ఎస్.బాల లక్ష్మయ్య మాదిగ, జిల్లా కార్యదర్శి సరబాల నాగరాజు మాదిగ, ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు చాపాటి బాల నరసింహులు మాదిగ, రంగగాళ్ళ నరసింహులు, దుబ్బోళ్ళ వెంకటరమణ , నేలటూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే (కార్మికుల దినోత్సవం) వేడుకలు..

కడప మే 01
మే డే (కార్మికుల దినోత్సవం) సందర్భంగా కడప నగరంలో నిర్వహించిన కార్యక్రమం కార్మికుల ఐక్యతను, వారి పోరాట స్ఫూర్తిని స్పష్టంగా ప్రతిబింబించింది. రవీంద్ర నగర్‌లోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ వేడుకలో కార్మిక హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్ట్ మార్క్సిస్టు పార్టీ (సిఎంపి) అనుబంధ సంస్థ అయిన ఏఐసీటీయూ జెండాను ఘనంగా ఎగరవేశారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమం కార్మిక వర్గ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమ్యూనిస్ట్ మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల రమణయ్య ఆధ్వర్యంలో సభ నిర్వహించబడింది.

గుజ్జుల రమణయ్య తన ప్రసంగంలో ప్రస్తుత కాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు. ప్రైవేటీకరణ పెరుగుదల, ఉద్యోగ భద్రత లోపం, కార్మిక చట్టాలలో మార్పులు వంటి అంశాలు కార్మికుల జీవన విధానంపై ప్రభావం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ట్రేడ్ యూనియన్ల పాత్ర మరింత కీలకమైందని, ఏఐసీటీయూ వంటి సంస్థలు కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐసీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ....ముఖ్యంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. తక్కువ వేతనాలు, భద్రత లేకపోవడం, సామాజిక రక్షణ లేకపోవడం వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. కార్మికులకు న్యాయం చేయాలంటే సంఘటిత పోరాటమే మార్గమని ఆయన స్పష్టం చేశారు. సోషలిస్ట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ యువత పాత్రను వివరించారు. సమాజంలో మార్పు తీసుకురావడంలో యువత ముందుండాలని, కార్మిక ఉద్యమాలకు యువత మద్దతు చాలా అవసరమని ఆయన తెలిపారు. యువతలో చైతన్యం పెరిగితే సమానత్వ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. డోమెస్టిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గారు విద్యార్థుల బాధ్యతలను గుర్తుచేశారు. విద్యార్థులు కేవలం చదువుతో పరిమితం కాకుండా, సమాజ సమస్యల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి ఉద్యమాలు కార్మిక ఉద్యమాలతో కలిస్తే సమాజంలో శక్తివంతమైన మార్పులు తీసుకురాగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, కార్మికులు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ అంతటా వినిపించిన నినాదాలు, ప్రసంగాలు కార్మిక హక్కుల పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా



తెలియజేశాయి. మే డే ఆత్మను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

మొత్తంగా, కడపలో నిర్వహించిన ఈ మే డే కార్యక్రమం కార్మికుల ఐక్యతకు, వారి హక్కుల కోసం సాగుతున్న పోరాటానికి బలమైన సందేశాన్ని ఇచ్చింది. సమానత్వం, న్యాయం కోసం కార్మిక వర్గం మరింత సంఘటితంగా ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఈ వేడుక మరోసారి గుర్తు చేసింది.

# నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న నారాయణ ,చైతన్య జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి....

**- కార్పొరేట్ జూనియర్ కళాశాలలకు తొత్తుగా మారిన ఆర్ఐవోను వెంటనే సస్పెండ్ చేయాలి.**

**- ఆర్ఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.వంశీ, పి.రెడ్డి సాయి లు డిమాండ్.**

కడప మే 01 కడపజిల్లా
నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న నారాయణ,చైతన్య జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమైన ఆర్ఐఓను వెంటనే సస్పెండ్ చేయాలని ఆర్ఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.వంశీ,పి.రెడ్డి సాయి లు డిమాండ్ చేశారు. కడప నగరంలో ఆర్ఎస్ఎఫ్ నేతృత్వంలో పలు జూనియర్ కళాశాలలకు వెళ్లి విద్యార్థుల తరగతుల బహిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు 40 నుండి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలో కూడా తరగతులు నిర్వహించడం దుర్మార్గమన్నారు విద్యార్థులను మరయంత్రాలుగా మార్చి విద్యార్థులను వేధిస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేటర్ నారాయణ చైతన్య విద్యాసంస్థలు మొదటి సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు రెండవ సంవత్సరం తరగతుల ప్రారంభించారని వీరిపై చర్యలు తీసుకోకపోవడంలో ఆర్ ఐ ఓ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో



సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వ నిబంధనలు పాటించని జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు బాల సుందరం, ఉపాధ్యక్షులు జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ లో రితేష్ రెడ్డి.

బద్వేల్ మే 01
ఈరోజు పోరుమామిళ్ల మండలం,కంచర్ల పంచాయతీ నాగులకుంట గ్రామంలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ,పెన్షన్ల విషయంలో కూటమి ప్రభుత్వం ఎక్కడ వెనకడుగు వేయడం లేదు.ప్రతినెల పెన్షన్ మొత్తాన్ని లబ్ధిదారుల ఇళ్ల వద్దకే చేరవేస్తూ, ప్రభుత్వం తన చిత్తశుద్ధి, నిబద్ధతను, కార్యరూపంలో చూపిస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని,ఈ కార్యక్రమం ద్వారా మరోసారి స్పష్టమవుతుందని రితేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎంపీడీవో, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ల సొసైటీ అధ్యక్షుడు కలూరి కృష్ణారెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ కొండ రామకృష్ణారెడ్డి, కడప జిల్లా ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, రంగసముద్రం పంచాయతీ ఎంపీటీసీ కల్వకురి రమణ, కలసపాడు మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, దమ్మనపల్లిచెరువు ఆయకట్టు చైర్మన్ పట్టాభి రెడ్డి, కలసపాడు మండలం యంగ్ లీడర్ మర్కారెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి రోహిత్ రెడ్డి, పోలిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి సోమిరెడ్డి, బ్రహ్మయ్య, రామయ్య, తిరుపతయ్య, జనసేన పోరుమామిళ్ల మండలం జనసేన నాయకుడు గంధం చెట్టి చంద్రహాస్, మైనార్టీ నాయకుడు షేక్ ఇమ్రాన్, తిరుమలయ్య వెంగమాంబ స్కూల్ చైర్మన్ పుల్లపు నాయుడు, వాళ్ళ తాటి దానం, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమినేతలు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు....

**- మే డే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ లు రద్దు కై పోరాడుదాం.**

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్.**





ముద్దనూరు మే 01
కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని మేడే స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కై పోరాడుదాం అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. 140 వ మేడే ను పురస్కరించుకొని ముద్దనూరు మండల కేంద్రం నందు పాత బస్టాండ్ సెంటర్ లో ఆటో స్టాండ్ వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.... చికాగో నగరంలో 8 గంటల పని గంటల కోసం ప్రాణాలను అర్పించి పోరాడి సాధించుకున్న రోజు మేడే అన్నారు.కానీ నేడు కేంద్రం మళ్ళీ 8 గంటల పని విధానాన్ని రద్దు చేసి పని గంటలు పెంపు విధానానికి తీసుకువచ్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు.ప్రమాదకర నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల మెడకు ఉరి తాడును బిగిస్తున్నది అన్నారు.కేంద్రం తెచ్చిన విధానాల అన్ని రాష్ట్రాల కంటే ముందుగా మేము అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అన్నింటికి ముందు ఉంటూ కేంద్రాన్ని బలపరుస్తున్నది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, అదానీలకు దోచిపెడుతున్నారు అన్నారు.దేశాన్ని గుజరాతీలకు అమ్మేస్తున్నారు అన్నారు. కార్మికుల హక్కుల పరిసరక్షణ కోసం కార్మికలోకం ఐక్యంగా ముందుకు సాగి పోరాటాలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతాప్,జలీల్, బాలు, పెంచలయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటల పరిశీలన..

**- మండల వ్యవసాయాధికారి జిపి. ఓబులేసు ఆధ్వర్యంలో..**

వేముల మే 01 పులివెందుల నియోజకవర్గం
మండల వ్యవసాయాధికారి జిపి.ఓబులేసు ఆధ్వర్యంలో ఈరోజు మండలంలోని గొల్లల గూడూరు,చాగలేరు గ్రామాల్లో పత్తి పంటను పరిశీలించారు. ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చు పురుగులు, మెగ్నీషియం దాతు లోపం వల్ల నష్టం కలుగజేస్తున్నట్లు గమనించామని చెప్పారు. రసం పీల్చు పురుగుల నివారణ చర్యల గురించి జిపి ఓబులేసు రైతులకు వివరించారు. పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా గులాబీ రంగు పురుగు నివారణకు గొల్లల గూడూరు,చాగలేరు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఎకరానికి 10 లింగాకర్శక బుట్టలు, 10,000 పీపీఎం గాడత వేప



నూనె, 400 మి.లీప్రొఫినోపాస్, 400 మి.లీ. క్లోరో పైరిఫాస్, 500 మి.లీ. క్లొరాత్ర నిలిప్రాల్, 60 మి.లీ. లాండ సహలాత్రిన్ వాడమని తెలిపారు. అనంతరం ఎకరానికి 10 లింగాకర్షక బుట్టలు పత్తి పంటలో ఎలా పెట్టుకోవాలో రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించడం వల్ల ఖర్చు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పోచారం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 1:-
ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణంలో ఎమ్మెల్యే పాల్గొని, నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన వేదమంత్రాల మధ్య జరిగిన ఈ మహోత్సవం భక్తులను ఆధ్యాత్మికంగా అలరించింది. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, పోచారం



గ్రామంలో నిర్వహిస్తున్న ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాకుండా, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి దేవాలయాన్ని అభివృద్ధి పరచడానికి తనవంతు కృషి చేస్తానని, భక్తులకు



మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలు ధర్మం, నీతి మార్గంలో నడుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రమజీవుల హక్కుల కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుంది:యాదయ్య

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి కృష్ణ చారి మహేశ్వరం మే 01:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపల్లి నాగారం గ్రామంలో పల్నాటి యాదయ్య మాట్లాడుతూ..ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా 1.5.2026 న మహేశ్వరం మండలంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్నాటి యాదయ్య సిపిఐ పార్టీ జెండాను ఎగురవేశారు.అలాగే నాగారం గ్రామంలో కూడా జెండా ఎగురవేత కార్యక్రమం జరిగింది.అదే విధంగా మహేశ్వరం మండలంలో దత్తు నాయక్ ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా పల్నాటి యాదయ్య మాట్లాడుతూ శ్రమజీవుల హక్కుల కోసం ఎర్రజెండా నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.పేద ప్రజల హక్కుల సాధనకై ఎర్రజెండా ఎప్పటికీ ముందుంటుందని తెలిపారు.12 గంటల పని దినాలను కుదించి 8 గంటల పని విధానం సాధించడానికి కార్మికులు ఎన్నో పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు.గత 141 సంవత్సరాలుగా ఏఐటీయూసీ కార్మికుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవేందర్,బ్రహ్మచారి,యాదయ్య,కందుకూరు కార్యదర్శి రాజు,రాములు,ఈశ్వరయ్య, నాగమ్మ,చంద్రయ్య,కుమార్,అరుంధ,నరసింహ,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మే 2న నియోజకవర్గ స్థాయి సభలు ఘనంగా నిర్వహించాలి

**-లిజిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 1:-
రంగారెడ్డి జిల్లా,మే 2న నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సభలను విజయవంతంగా నిర్వహించాలంటూ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, ఎంపిడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా మే 2న రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ స్థాయి సభలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పాఠశాలలు, మండల కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు లేదా అనువైన వేదికలను ఎంపిక చేసి ఉదయం 10 గంటలకు సభలను ప్రారంభించాలని తెలిపారు. సభలకు ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తప్పనిసరి చేయాలని, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ముందస్తుగా సమాచారం అందించాలని ఆదేశించారు. సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.
ప్రస్తుతం అమలులో ఉన్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చలు జరపాలని, సభల్లో ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడీఓలు, వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.
అలాగే మహిళలు, వృద్ధులకు ప్రత్యేకంగా కూర్చునే ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని, వేసవి దృష్ట్యా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సభ ప్రాంగణంలో “ప్రజాపాలనప్రగతి ప్రణాళిక



నియోజకవర్గ స్థాయి సభ” బ్యానర్ ప్రదర్శించాలని చెప్పారు.
అధికారులందరూ సమన్వయంతో పనిచేసి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, సిపిఓ సౌమ్య, ఆర్డీఓలు, ఎంపిడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నా

# తుక్కుగూడలో కీర్తన గోల్డ్ లోన్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నూతన శాఖ ప్రారంభోత్సవం




(హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి ఏప్రిల్ 30 )
ముఖ్యఅతిథిగా రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కబడ్డీ చైర్మెన్ మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇది ఒక సువర్ణ అవకాశం అని చెప్పడం జరిగింది ఇందులో జాబ్ అవకాశాలు ఉండడం వలన వినియోగించుకో వలసిందిగా ఆయన చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ సంగ రెడ్డి అలాగే వార్డ్ సభ్యులు ఏనుగుల కర్ణాకర్ మరియు ఖాజా మియా కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ లిశివ కుమార్లి అలాగే సిబ్బంది పాల్గొనడం జరిగింది. బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ అర్బన్ ప్రాంతం అని తేడా లేకుండా ఏపీ తెలంగాణలో బ్రాంచ్ ఓపెనింగ్ చేయడం జరుగుతుంది దీనివలన ప్రజలకి గ్రామీణ ప్రాంతాలలో వారికి బంగారంపై రుణాలు తొందరగా రుణాలు ఇవ్వడం జరుగుతుంది దీనివలన ప్రజలకు వారి యొక్క అవసరాలకు అనుగుణంగా నగదును ఇవ్వడం జరుగుతుంది మరియు మా శాఖ దగ్గర బంగారం పై 85 పైసలు వడ్డీ ఇవ్వడం జరుగుతుంది దీన్ని ప్రజలు ఉపయోగించుకోవలసినదిగా చెప్పడం జరుగుతుంది వివేకాక తొందరలోనే హోమ్ లోన్స్ బిజినెస్ లోన్స్ కూడా స్టార్ట్ చేయడం జరుగుతుంది

# ఎస్ఎస్ సీ పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య బర్కత్‌పుర క్యాంపస్ విద్యార్థుల ఘన విజయం








హైదరాబాద్, మే 01:
బర్కత్‌పుర క్యాంపస్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ఎస్ఎస్ సీ 2025 -26 పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సాధించి, నారాయణగూడ జోన్‌కు గొప్ప గర్వకారణంగా నిలిచారు. ఫుర్కాన్ ఉల్లా ఖాన్ 584 మార్కులతో మొదటి స్థానం సాధించగా, ఆ తర్వాతి స్థానాల్లో ఆర్. వంశీ తేజ రావు 575 మార్కులతో, అద్వైత్ సులఖే 574 మార్కులతో నిలిచారు. పలువురు ఇతర విద్యార్థులు కూడా రాణించారు. 25 మంది విద్యార్థులు 560 నుంచి 530 మధ్య మార్కులు సాధించి, వారి నిలకడైన విద్యా ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థుల అంకితభావం, క్రమశిక్షణ, అవిశ్రాంత కృషిని యాజమాన్యం ఎంతగానో ప్రశంసించింది. వారి అద్భుతమైన విజయాలు వారి నిబద్ధతకు, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ విద్యార్థులు ఇతరులకు స్ఫూర్తి అని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని యాజమాన్యం వారిని ప్రోత్సహించింది. ఈ సందర్భంగా ఏజీఎం మహమ్మద్ నూర్ అలీ, జోనల్ కో ఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, ప్రిన్సిపాల్ ఆకుల మాధవి దేవి, డీన్ గాయత్రి, ప్రైమరీ ఇన్‌చార్జ్ సబిత, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ మాలతి కార్యక్రమానికి హాజరై, విద్యార్థులు సాధించిన గొప్ప విజయానికి వారిని అభినందించారు. ఈ విజయం ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన కృషికి, తల్లిదండ్రుల బలమైన మద్దతుకు కూడా దక్కుతుంది.

# 3న భాగ్యనగర్ టీఎన్జీవో గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం




హైదరాబాద్, మే 01: భాగ్యనగర్ టీఎన్జీవో గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఈ నెల 3వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు గచ్చిబౌలిలోని సొసైటీ కార్యాలయంలో జరుగుతుందని సొసైటీ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ గౌడ్ తెలిపారు. శుక్రవారం నారాయణగూడ ఐపిఎం బ్రాంచ్ కార్యాలయంలో సొసైటీ డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ రావు, సభ్యులు ప్రదీప్, ప్రశాంత్ లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా ఉన్న ఉద్యోగుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కార దిశగా తీసుకువెళ్ళే విధంగా సర్వసభ్య సమావేశంలో చర్చిండం జరుగుతుందని తెలిపారు. సొసైటీ సభ్యులందరూ విధిగా తమ ఐడీ కార్డులను వెంట తీసుకుని సమావేశానికి హాజరు కావాలని సూచించారు. సోసైటీలో ఏర్పాటు చేసిన టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ స్వామినాధన్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యఅతిధులుగా టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధానకార్యదర్శి ముజీబ్ హుస్సేన్, టీజీఓ అధ్యక్షుడు, జేఏసీ సెక్రెటరీ జనరల్ ఎలూరు శ్రీనివాస్ రావు, ప్రధానకార్యదర్శి శ్యామ్, టీఎన్జీవో జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని ప్రారంభిస్తారని తెలిపారు

# చాగొల్లు దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**ఫలించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు**

ఉలవపాడు
ఉలవపాడు మండలంలో దక్షిణంవైపు రైల్వే బ్రిడ్జి నిర్మాణ విషయంలో తలెత్తిన సమస్య ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవతో ఎట్టకేలకు పరిష్కారమైంది. అండర్ బ్రిడ్జి స్థానంలో ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ ఆమోదం తెలిపింది.
చాగొల్లుకు తూర్పున, రైల్వే క్రాసింగ్ 175 వద్ద దీనిని నిర్మించబోతున్నారు.మండలంలోని చాగొల్లు, చాకిచెర్ల, పెదపట్టపుపాలెం, రామాయపట్నం పంచాయతీలలోని ప్రజలు శుక్రవారం సాయంత్రం చాగొల్లు దగ్గర జాతీయ రహదారిపై శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం వద్ద సమావేశం కాగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు, రైల్వే అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొదట సుబ్బరాయుడు సత్రం, తరువాత చాగొల్లు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించడానికి రైల్వే అధికారులు ప్రయత్నించారన్నారు. అయితే ఆ నిర్మాణంవల్ల నీళ్లు నిల్వ ఉండి, రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. రెండుసార్లు తాను కూడా అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వ్యతిరేకించానని చెప్పారు. గత ఎన్నికలకు ముందు కూడా ప్రజలు ఇదే



సమస్యను నాకు చెప్పినప్పుడు, తప్పక పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమస్య గురించి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ద్వారా రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యే వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలను గౌరవించి, ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు అనుమతి ఇచ్చిందన్నారు.గతంలో మంజూరైన అండర్ బ్రిడ్జిని నిర్మించే ప్రతిపాదనను రైల్వే అధికారులు వెనక్కి తీసుకున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. దాని స్థానంలో చాగొల్లు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అంగీకరించగా, త్వరలోనే అనుమతులు వస్తాయన్నారు. నిర్మాణానికి అటవీశాఖ భూమి సరిపోతుందని, ఒకవేళ ప్రైవేటు భూమి




అవసరమైనప్పుడు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఓవర్ బ్రిడ్జి కు తూర్పు వైపు నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉంది సుబ్బరాయుడు సత్రం గ్రామానికి లింకురోడ్డు కూడా నిర్మిస్తారని చెప్పారు.కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల మేలు కోరుతుందని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగానే తాము ముందడుగులు వేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు.
సహకరించిన రైల్వే అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సమావేశంలో ఆరు గ్రామాల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం ముమ్మరం చేయాలి: సీఐటీయూ పిలుపు

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 1:-
మేడే అమరుల స్ఫూర్తితో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు మరింత ఉద్ధృతం చేయాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి. కిషన్ పిలుపునిచ్చారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసీ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్, తొర్రూరు డివిజన్లలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. తుర్కయంజాల్, రాగన్నగూడ, కమ్మగూడ, ఇంజాపూర్, తొర్రూరు, కోహెడ, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో వివిధ రంగాలకు చెందిన కార్మికులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ సాగర్ రహదారిపై వందలాది మంది కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో సభ ఏర్పాటు చేశారు.




సభలో మాట్లాడిన డి. కిషన్, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. భవన నిర్మాణ, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు నెలకు రూ.10 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.
అదే విధంగా కార్పొరేట్ అనుకూల జాతీయ బిల్లులను రద్దు చేయాలని, 2025 విద్యుత్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక వర్గం మేడే స్ఫూర్తితో ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ కన్వీనర్ యం. సత్యనారాయణ, సీపీఎం నాయకులు కే. అరుణ్ కుమార్, ఏ. భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిటీ సభ్యులు వెంకటకృష్ణ, శ్రీనివాసులు, నాయకులు శంకరయ్య, జాఫర్, మాల్యాద్రి, మాధవ రెడ్డి, శంకర్, కృష్ణ, యాదగిరి, యాదయ్య, లక్ష్మయ్య, నాగయ్య, దాసు, సులోచన, జంగమ్మ, స్వప్న, జ్యోతి, వెంకటయ్య, ముత్యమయ్య, పర్వతాలు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, ఆటో, భవన నిర్మాణ రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




# పదవ తరగతి ఫలితాల్లో నారాయణ పాఠశాల ప్రభంజనం 100% ఉత్తీర్ణత

**వెలిమల నారాయణ స్కూల్ సత్తా చాటింది టాప్ మార్కులతో విద్యార్థుల మెరుపు.**

( హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ చారి మే 01:)
రంగారెడ్డి జిల్లా వెలిమలలోని నారాయణ పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా కే.పి జోన్ ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ, వెలిమల బ్రాంచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారని తెలిపారు. ఈ ఫలితాల్లో నిహాల్ చందన్ 582/600 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, హర్షవర్ధన్ 580/600 మార్కులు సాధించి మెరిసాడు. ఇతర విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారని ఆయన పేర్కొన్నారు. వెలిమల నారాయణ పాఠశాల డీన్ హరీష్ కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, ఏవో రామారావు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. వారి కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ సంవత్సరం పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

# నాదర్గుల్ రైతుల భూపోరాటం 29వ రోజు స్పందన లేని ప్రభుత్వం

**373.22 ఎకరాల ప్రభుత్వ భూమి కోసం వంటావార్పుతో నిరసన ఉద్యమాన్ని విస్తరించాలంటూ రైతుల హెచ్చరిక**




(హైదరాబాద్ ఎస్టేట్ మహేశ్వరం ప్రతినిధి కృష్ణ మే1 )
రంగారెడ్డి జిల్లా నాదర్గుల్ గ్రామానికి చెందిన రైతులు కాస్ బాగ్ సర్వే నం.613/119లో ఉన్న 373.22 ఎకరాల ప్రభుత్వ భూమిలో సాగు చేస్తున్న తమ హక్కుల కోసం చేపట్టిన భూపోరాటం 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతులు వంటావార్పు నిర్వహిస్తూ నిరసన కొనసాగిస్తున్నారు. ఇంతకాలం పోరాటం కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనాధారమైన భూముల కోసం పోరాడుతున్నామని, కానీ తమ సమస్యలను పట్టించుకోవడం లేదని రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని మరింత విస్తరించి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. తమ భూములు తమకే దక్కే వరకు వివిధ రూపాల్లో ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ సిటీ కమిషనర్‌ను కలిసిన ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.వి.పి రాజు

**ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి శాంతి భద్రతలపై కీలక సూచనలు**




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 1:-
ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరుణ్ జోషిని ఇబ్రహీంపట్నం ఏసీపీ కెవీపీ రాజు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేసే దిశగా చేపట్టాల్సిన చర్యలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసు శాఖకు ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. నేరాల నివారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడంతో పాటు, ప్రజల్లో అవగాహన పెంపు కూడా ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా సైబరాబాద్ పరిధిలో జరుగుతున్న సైబర్ నేరాలపై పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా, మోసాలకు గురయ్యే అవకాశం ఉన్నప్పుడు ప్రజలు ఎలాంటి సంకోచం లేకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. సమయానికి సమాచారం అందిస్తే నేరాలను అరికట్టడం సులభమవుతుందని ఆయన వివరించారు. ప్రజల సహకారం పోలీసులకు కీలకమని, పరస్పర సహకారంతో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయవచ్చని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లోకి మాజీ మంత్రి బోడ జనార్దన్

**టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో భేటీ**

**త్వరలోనే అనుచరులతో కలిసి పార్టీలో చేరనున్న మాజీ మంత్రి**



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 1:-
మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు బోడ జనార్దన్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) లో చేరనున్నారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలోనే తన అనుచరులతో కలిసి టీఆర్ఎస్ లో చేరుతానని తెలిపారు. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలో టీఆర్ఎస్ ను బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. బోడ జనార్దన్ ప్రస్తుత మంచిర్యాల జిల్లా చెన్నూరు శాసన సభ నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఎన్ టీ రామారావు ప్రభుత్వంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు: - జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మే 1:-
రంగారెడ్డి జిల్లా, జిల్లాలో ఈ నెల 3న జరగనున్న నీట్ (చీజుజు) పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని విధాల ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరీక్ష ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందని, అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత కేంద్రాల గేట్లు మూసివేయబడతాయని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానంలో నమోదు చేయనున్నట్లు తెలిపారు. బయోమెట్రిక్ ధృవీకరణలో సమస్యలు తలెత్తినా, అభ్యర్థులను పరీక్షా గదిలోకి అనుమతిస్తారని, అయితే వారు లిఖితపూర్వక హామీ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఆ హామీ పత్ర నమూనా పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.
పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి డిజిటల్ పరికరాలను అనుమతించరాదని, అభ్యర్థుల తనిఖీని కఠినంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా విషయంలో పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల సమన్వయంతో భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష నిర్వహణలో పారదర్శకత కోసం కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష పూర్తయిన అనంతరం ఓఎంఆర్ పత్రాల తరలింపును నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి ఓఆర్ఎస్, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కూడా ఆదేశించారు.
మొత్తంగా పరీక్షను ప్రశాంతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు

